స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 245 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 01 సెప్టెంబర్ 2025


## విద్యకు, కేరళకు విడదీయరాని
# అనుబంధం

- విద్యకు ప్రాధాన్యతనిస్తున్న కేరళ దైవ భూమి
- కేరళ అమలు చేస్తున్న 'వయోజన విద్యా కార్యక్రమం' అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది
- తెలంగాణలో విద్యాశాఖను తీసుకునేందుకు నేతలెవరూ సుముఖత వ్యక్తం చేయడం లేదు
- కెసి వేణుగోపాల్ రచించిన పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్




**కేరళ,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్య ఒక్క టే మార్గమని, అందుకే తెలంగాణలో విద్యకు అత్యధిక ప్రాధాన్యమి స్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవం త్ రెడ్డి చెప్పారు. "విద్య అనేది మ నకు లభించిన ఒక గొప్ప బహుమ తి, విద్య అన్నది ఒక గొప్ప ఆయు ధం అదే అందరికీ గొప్ప శక్తి అని బ లంగా విశ్వసిస్తా" అని అన్నారు. కేరళలోని అలప్పుళ లో లోక్‌సభ సభ్యుడు, పబ్లిక్ అకౌం ట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ ప్రతిభ కన బరిచే విద్యార్థినీ విద్యా ర్థులకు ఎం పీ మెరిట్ అవార్డులు 20 25 బ హూకరణ కార్యక్రమంలో ము ఖ్య మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యకు కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని, దేశంలో వంద శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా కేరళ అన్ని రాష్ట్రాలకు ఆ దర్శంగా నిలుస్తోందన్నారు. అణిచి వేత, అన్యాయానికి గురవుతున్న బాధితుల గొంతుకగా వేణుగోపాల్ నిరంతరం నిరుపేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలుస్తున్నారు.10వ, 12 తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం 200 6 లో ప్రారంభించి 19 ఏళ్లుగా పొం ధువల్ ఎంపీ మెరిట్ అవార్డులను బహూకరించడం అభినందనీ యం. ఇలాంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.రానున్న రోజుల్లో విద్యకున్న ప్రాధా న్యత గురించి నేను ప్రతి సందర్భం లోనూ ప్రజలకు చెబుతుంటా. వి ద్యా రంగంపై ప్రభుత్వాలకు సరైన ఫోకస్ లేని కారణంగానే ప్రభుత్వం కన్నా ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఒక సవాలుగా తీసుకుని పనిచేస్తు న్నామని తెలిపారు. ఇప్పుడు తె లంగాణలో విద్యారంగాన్ని ఒక సవాలుగా తీసుకుని మిగతా2లో...

# టారిఫ్‌ల వివాదం..

## అమెరికాకు భారత్ షాక్



**న్యూఢిల్లీ:ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా తెచ్చిన కొత్త నియమాల కారణంగా భారత్ అమెరికాకు మెయిల్ బుకింగ్స్‌లను ఆపేసింది. 100 డాలర్ల లోపు విలువ చేసే ఉత్తరాలు, డాక్యుమెంట్లు, కానుకలను బుక్‌చేయబోమని తపాలా సేవల శాఖ మిగతా2లో...

## బీసీ బిల్లుకు శాసనసభ
# ఆమోదం



### మున్సిపల్ బిల్లుకు సైతం

**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంతో పాటు డిల్లీ కేంద్రంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేష న్‌పై గత ప్రభుత్వం విధించిన పరి మితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శా తం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆ మోదముద్ర పడింది. బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285Aను మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో
# పొన్నం VS గంగుల

- బీసీలపై మంత్రి పొన్నంకు అవగాహన లేదన్న బిఆర్ఎస్ సభ్యుడు గంగుల
- ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటన్న మంత్రి పొన్నం
- సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం



**హైదరాబాద్, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర శాసనసభ సమావేశాల రెండో రోజు ఆదివారం పురపాలక చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీసీలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవగాహన బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ అవగాహన లేదని వ్యాఖ్యానించడంతో సభలో ఒక్కసారిగా మంత్రులు, సభ్యులు తీవ్రంగా స్పందించారు. అదే సందర్భంలో మంత్రి పొన్నం ఘాటుగా స్పందిస్తూ ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందను కోవడం పొరపాటని జవాబిచ్చారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర వాగ్వా దం చోటు చేసుకుంది. ఈ అంశంపై వివరాల్లోకి వెళితే పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభలో మిగతా2లో...



## తిరుమల తిరుపతి దేవస్థానంకు
# భారీ విరాళాలు

**తిరుమల:ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం కు భారీ మొ త్తంలో విరాళాలు అందాయి. దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్ర ముఖులు, వ్యాపారవేత్తలు ఈవి రాళాలను టీటీడీ ఉన్నతాధికారు లకు అందజేశారు. తాళాలు అందజేసిన వారి వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బి రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 2,92,91,840 (రూ.2.93 కోట్లు) ను విరాళంగా అందించింది. అదేవి ధంగా ఆర్.ఎస్.బ్రదర్స్ జ్యూ వెలరీ స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ బ ర్డ్ ట్రస్ట్ కు రూ.1.10 కోట్లు విరాళంగా మిగతా2లో...

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్
# యుద్ధం చేయాల్సిందే



**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి ఆదివారమే ముహూర్తం ఖరారు చేసింది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధమయింది. కానీ బీఆర్ఎస్ వ్యూహంపైనే స్పష్టత లేదు. రిపోర్టును అసెంబ్లీలో పెట్టకుండా ఆపాలని హరీష్ రావు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతోనే వారి ఆత్మరక్షణ ధోరణి బయటపడిందేనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో ఎలా ఎదుర్కొంటారన్నది ప్రధాన ప్రశ్న.కాళేశ్వరంలో జరిగిన ప్రతి తప్పులకు బాధ్యత కేసీఆర్‌దేనని రిపోర్టులో ఉంది. ఆయన ఇతరులతో తప్పులు చేయించారని తేల్చారు . అలాంటి సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన వాదన గట్టిగా వినిపించాల్సి ఉంది. అసెంబ్లీకి వచ్చి..రిపోర్టుపై తన వాదన వినిపించడానికి అధికార పార్టీ అడ్డంకులు కలిగిస్తే ఆ విషయం ప్రజలు చూస్తారు. ఆ రిపోర్టును కేసీఆర్ చీల్చి చెండాడు తారని అందుకే మాట్లాడనివ్వడం లేదని నిర్ణయానికి వస్తారు. అప్పుడు ఆ రిపోర్టుపై ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతుంది. అలా కా కుండా అసలు అసెంబ్లీకే హాజరు మిగతా2లో...



## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

- సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్న ర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హా జరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. మిగతా2లో...

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తే బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు మాట మార్చారని మండిపడ్డారు. మార్చిలో బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలని నిలదీశారు. మిగతా2లో...



## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

- సభాసంప్రదాయం మర్చిపోయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గంగులను ఒప్పించేందుకు మంచీచెడు చూస్తానని వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో సీఎం రేవంత్ తీరుపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే చట్ట సవరణపై ఆదివారం అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా2లో...



## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

**హైదరాబాద్, 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. మిగతా2లో...

## టారిఫ్‌ల వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీచేసింది. 2020 జూలై 30 జారీచేసిన అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నం. 14324 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వు ఇదివరలో ఇచ్చిన 800 డాలర్ల మేరకు మినహాయింపును రద్దు చేసింది. జూలై 30న ట్రంప్ యంత్రంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో అమెరికాకు పార్శిళ్ల బుకింగ్‌లను నిలిపేస్తున్నట్లు భారత తపాల శాఖ ప్రకటించింది. ఇదే కారణంతో ఇతర 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపేశాయి.

## బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో ఆమోదం పొందాయి. తెలంగాణ శాసనసభలో ప్రవేశ పెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బి ల్లుతో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అంతకు ముం దు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అ సెంబ్లీలో బిల్లుపెట్టి జీవో పాస్ చే యడానికి 20 నెలలు ఎందుకు సమయం వృధాచేశారని ప్రశ్నించా రు. బీసీ రిజర్వేషన్లపై తమిళ నాడులో అమలు చేసిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూ చిస్తూ మంత్రికి అవగాహన లేదంటూ వ్యాఖ్యా నించడంతో ఒక్కసారిగా అధికార పక్షం సభ్యులు అ భ్యంతరం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ అపశకునాలు మాట్లాడకుండా బీసీ రిజర్వేషన్ బిల్లు కు సహక రించాలని కోరారు. బీసీ కమిషన్ మాయమై పోయిందంటూ తప్పుడు ప్రచారం చేయొద్ద ని సూచిం చారు. భారీ ఆకారం ఉంటే చాలా అవగాహన ఉన్నట్టా అని గంగులకు చురకలంటించారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. ఆ సంస్థల ఎండీలు పొ ట్టి వెంకటేశ్వర్లు, సీర్న రాజ మౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీ కుమారిలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీ డీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, అ ద నపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌ దరిలకు విరాళం డీడీలను అందజే శారు. అదే సమయంలో నర్సారా వు పేటకు చెందిన జె.రామాంజనే యులు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్ష లు విరాళంగా అందించారు.

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్ యుద్ధం చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే.. బీఆర్ఎస్ వాదన ప్రజల్లోకి గట్టిగా వెళ్లదు.కాళేశ్వరం అంశంపై హరీష్ రావుకు ఎక్కువ స్పష్టత ఉంది. హరీష్ రావు పదేళ్ల కాలంలో తొలి విడతలో నీటిపారుదల మంత్రిగా చేశారు. రెండో విడతలో చేయలేదు..కానీ ప్రాజెక్టులపై ఆయనకు చాలా స్పష్టత ఉంది. ఆయన మాట్లాడవచ్చు. కానీ కేసీఆర్ మాట్లాడే మాటలకు.. హరీష్ మాట్లాడే మాటలకు వాల్యూయేషన్‌లో తేడా ఉంటుంది. ప్రతిపక్ష నేతగా హరీష్ రావు ఉన్నా కాస్త వెయిటేజీ వస్తుంది. కానీ పార్టీలో ఉన్న విలువ ప్రకారం చూసినా అసెంబ్లీలో ఆయన మాటలకు అంత విలువ రాదు.కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి ఇంత కన్నా గొప్ప అవకాశం రాదు. రాకపోతే పారిపోయారని అనుకుంటారు. ఆయనకు అనారోగ్య మని.. ఆ కారణంగా రాలేకపోతున్నారని అయినా బీఆర్ఎస్ కవర్ చేసుకోవడం లేదు. అసెంబ్లీలో కాళేశ్వరం రిపోర్టుపై కాంగ్రెస్ దాడిని సరిగ్గా ఎదుర్కోలేకపోతే.. ఆ ప్రభావం పార్టీపై.. కేసీఆర్ ఇమేజ్ పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. బీఆర్ఎస్ కు యుద్ధం చేయడం తప్ప మార్గం లేదు.

## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పర్యావరణ హితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకర మైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.భారత ప్రభుత్వం విస్తృతంగా చేప ట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్య క్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్య మంలా తెలంగాణలో నిర్వహించా లని ఫిట్నెస్ కి డోస్ -అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యు వకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సం స్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగా హన కలిగించే కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన సూచించారు.క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొ నడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మా ట్లాడుతూ తెలంగాణ క్రీడా శాఖ ఆ ధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథా రిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొ మ్మిది రోజులపాటు ఘనంగా నిర్వ హించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు.పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శా ఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భా గస్వామ్యం కావడం హర్షనీయమ న్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ సీఎం రే వంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వ హించే కార్యక్రమాలకు దేశవ్యాప్తం గా ప్రశంసలు అందుతున్నాయని, సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్స హించే కార్యక్రమాలు విస్తృత స్థా యిలో చేపడతామన్నారు.

## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

"కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హెూదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు.అయితే ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివో ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు" అని ఉత్తమ్ వివరించారు.2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టిఎంసిలు మాత్రమే అని ఉత్తమ్ తెలిపారు. "కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టిఎంసిలు మాత్రమే లిఫ్ట్ చేశారు. 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డిఎస్ఎఫ్‌పై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బిఆర్ఎస్ మద్దతిచ్చింది. డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉంది.

## విద్యకు, కేరళకు విడదీయరాని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నామ ని గుర్తు చేశారు. తెలంగాణలో వంద అసెంబ్లీ ని యో జకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి. గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మి స్తున్నామని, ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక్కో క్యాంపస్ లో 2500 విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరిం చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించి వం దేళ్లవుతున్న 2047 నాటికి బలమై న ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న ల క్ష్య సాధనలో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు దోహదపడాలన్న సం కల్పంతో 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా మా రాష్ట్రం లక్ష్యంగా నిర్దేశిం చుకుంది. ఉపాధి అవకాశాలు ఉ న్నప్పటికీ విద్యార్థుల్లో సరైన నైపు ణ్యత లేని కారణంగా నిరుద్యోగు లుగా మిగిలిపోతున్నారని, అం దు కే మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా లాంటి పారిశ్రామిక దిగ్గ జాలు, నిపుణులు, నిష్ణాతులతో కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించా మని పేర్కొన్నారు.మార్కెట్ లోకి అధునాతన కార్లు వ స్తున్న దశలో పాత అంబాసిడర్ కా ర్లను రిపేర్ చేసే మెకానిక్ కోర్సుల ను బోధించే ఐటీఐలను టాటా టె క్నాలజీస్ సంస్థ సీఎస్ఆర్ నిధుల తో వాటిని పూర్తిగా మార్చి వేసి అ డ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మా ర్చుతున్నాం.సౌత్ కొరియా లాంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో 32 పతకా లు సాధించగా, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణ పతకం సాధించలేకపో వడం విచారించదగిన విషయంగా ఆయన అభివర్ణించారు.తెలంగాణలో సంజయ్ గోయంకా లాంటి దిగ్గజాలతో తెలంగాణ స్పో ర్ట్స్ హబ్ ఏర్పాటు చేశాం. వారి నే తృత్వంలో యంగ్ ఇండియా స్పో ర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకా డమీ స్థాపిస్తున్నామని, యువతను క్రీడారంగంపై ఆసక్తిని పెంచడానికి కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశా ల్లోని యూనివర్సిటీలతో ఒప్పందం చేసుకున్నామన్నారు. దేశ భవిష్య త్తు యువతపై ఆధారపడి ఉందన్నారు 21 ఏళ్ల వయసుంటే ఓటు హక్కు ను రాజీవ్ గాంధీ18 ఏళ్లకు తగ్గించి నట్టుగానే శాసనసభకు పోటీ వ యో పరిమితిని 25 నుంచి 21 సం వత్సరాలకు తగ్గించాల్సిన అవ సరం ఉందని, యువత తనలోని శక్తిని గుర్తించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.మొత్తం 3500 వి ద్యార్థినీ విద్యార్థులకు ఈ మెరిట్ అవార్డుల బహూకరించారు.ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్‌తో పాటు కేరళ మాజీ ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి జీజీ థామస్, డీఆర్డీఓ అగ్ని 4 మిసైల్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డాక్టర్ టెస్సీ థామస్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో పొన్నం VS గంగుల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ముఖ్యమంత్రి తరఫున పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాము గట్టిగా సంకల్పించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వం చేయలేని పని తమ ప్రభుత్వం చేసిందని పొన్నం స్పష్టం చేశారు. అనంతరం జోక్యం చేసుకున్న గంగుల మాట్లాడుతూ బీసీలపై పొన్నం ప్రభాకర్‌కు వాస్తవం తెలీదని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర వివరణ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ దశలో గంగుల వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబడుతూ బీసీల్లో అనుమానాలు కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని కోరారు. కేసీఆర్ కుటుంబం ఎవరినీ కలవని కుటుంబమని విమర్శించారు.**బీసీ బిల్లును స్వాగతిస్తున్నాం..** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లును తాను సంపూర్ణంగా స్వాగతిస్తున్నానని, అయితే శాస్త్రీయ పద్ధతిలో చేయాలని మాత్రమే కోరుతున్నామని బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ వ్యాఖ్యనించారు. వెనుకబడిన కులాలను మోసం చేయవద్దని ఆనాడే చెప్పామని, తమ సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి చిక్కులు ఉండవని చెప్పామన్నారు. జీవో ఇవ్వకుండా గడచిన 22 నెలలు ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. సుమారు ఆరు కమిటీలు వేశారని, 2024 మార్చిలో బీసీ కమిషన్ ద్వారా జీవో తీసుకొచ్చారని చెబుతూ తదనంతరం బీసీ కమిషన్ మాయమైందని గంగుల అన్నారు. తర్వాత జీవో నెం.18 తీసుకొచ్చారని, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేస్తామన్నారని గుర్తు చేశారు. అనంతరం కలుగజేసుకున్న మంత్రి పొన్నం గంగుల కామెంట్లకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తనకు ఏమీ తెలీదని అనటం బిఆర్ఎస్ సభ్యుడు గంగుల అవివేకమని అన్నారు. ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. గంగుల తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని గంగుల కామెంట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా జోక్యం చేసుకుని సీనియర్ సభ్యుడిగా మంత్రిని ఆ విధంగా మాట్లాడడం సరికాదని, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తప్పుపట్టారని అన్నారు. వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నట్లు చెప్పాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభ్యుడు గంగుల ప్రభాకర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇందుకు గంగుల స్పందిస్తూ తాను తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయాలని కోరుతున్నానని అన్నారు. బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలాగే జివోలు ఇవ్వడం వల్ల రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా నిలువ లేదని, అందుకే పార్లమెంటులో బిల్లు ఆమోదించి తద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడానికి సంపూర్ణంగా వీలుంటుందని తెలిపారు. ఇదే విషయం చెప్పాను తప్ప తాను గానీ, తమ పార్టీ గానీ బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అందరికన్నా తానే ఎక్కువగా సంతోషిస్తానని చెప్పారు. దీంతో సభలో కాసేపు వాగ్వాదం అనంతరం ఈ అంశంపై చర్చ ముగించారు.

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్ లో ఉందని తెలియజేశారు. 52 సార్లు ఢిల్లీకి పోయిన సిఎం ఏం చేశారు? అని రేవంత్ ఎందుకు మోడీని కలవలేదని ప్రశ్నించారు. మోడి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని కెటిఆర్ పేర్కొన్నారు.

### ఆ నిధులను పట్టణాలకు ఎప్పుడు ఇస్తారు: హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ ప్రగతిని బంద్ చేసిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎప్పుడు పట్టణాలకు ఇస్తారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును శాసన సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రసంగించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధం పడకేసిందని, మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, జిన్నారం, ఇంద్రేశం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని నిలదీశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పెంచుకోవడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎంఎల్‌ఎలు ఉన్న సెగ్మెంట్లకు నిధులు ఎందుకు రద్దు చేశారని, నిధులు ఇవ్వకపోతే మున్సిపాలిటీలు ఎలా నడుస్తాయని హరీష్ రావు అడిగారు.

## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు తీవ్ర చర్చకు దారితీశాయి. దేవాలయంగా భావించే అసెంబ్లీలో.. మాజీ మంత్రి గంగులను ఒప్పించేందుకు సీఎం బేరసారాలకు దిగడం విమర్శలకు తావిచ్చింది.బీసీలకు బీఆర్ఎస్ చేసిన సంక్షేమం గురించి గంగుల మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలుగజేసుకున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్ బిల్లుపై బుజ్జగించేందుకు 'ఈ ఒక్క విషయంలోనైనా వాళ్ల (బీఆర్ఎస్) ఒత్తిడికి లొంగకు. ఏమన్నా మంచీచెడ్డ ఉంటే నేను చూసుకుంటా.నువ్ ఏం వాళ్లకు భయపడకు మిత్రమా.. మనం పాత మిత్రులమే కదా..? నీకు తెల్వంది ఏముంది? వాళ్ల ఒత్తిడికి లొంగకు.. వాళ్లకు ఇష్టం లేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ నవ్వుకున్నారు. సీఎం మాట్లాడిన ఈ మాటలు.. సోషల్ మీడియాలో చర్చకు దారి తీశాయి. 'నిండు సభలోనే పరోక్షంగా ముఖ్యమంత్రి లాబీయింగ్‌కు దిగారు' అంటూ మండిపడుతున్నారు.'బిల్లు ఆమోదం కోసం సభలో బీఆర్ఎస్ సభ్యుల కాళ్లావేళ్లా పడుతున్నాడు' అని రాసుకొస్తున్నారు. 'తనకు మద్దతు ఇస్తే.. మంచి-చెడు చూసుకుంటా' అంటూ శాసనసభలోనే బేరసారాలు చేయడం సిగ్గచేటని మరో నెటిజన్ అన్నారు. 'ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు' అంటూ ఇంకో నెటిజన్ అభివర్ణించాడు. 'నిండు సభలోనే నిసిగ్గుగా బ్రీఫింగ్ చేస్తున్నారు..' అని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యానికి మచ్చగా మారారని విమర్శిస్తున్నారు.

## 10 తర్వాత స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

### - తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు: కోమటిరెడ్డి

**హైదరాబాద్,31(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో 10వ తేదీ తర్వాత స్థానిక సంస్థలకు సంబం ధించిన నోటిఫికేషన్ విడుదలవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నదని, తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హైకోర్టు చెప్పిన ప్రకారం సెప్టెంబర్ 30వ తేదీలోపు తాము ఎన్నికలు ముగిస్తామని చెప్పారు.

## కాళేశ్వరం రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేసి.. అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్




**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో గందరగోళం నెలకొం ది. తమకు మైక్ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చారు. అక్కడి నుంచి గన్‌పార్క్ వద్ద అమరువీరుల స్థూపం వద్దకు వెళ్లారు. కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు అక్కడ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అది ట్రాష్ రిపోర్ట్, అది చెత్త రిపోర్ట్ అంటూ బి ఆర్ఎస్ ఎంఎల్‌ఎలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై చర్చ జరగాలి అనుకుంటున్నప్పుడు తమకు మైక్ ఎందుకు ఇవ్వ ట్లేదని ఎంఎల్ఎ హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## గణేశ్ శోభాయాత్రలో అపశృతి.. నలుగురు దుర్మరణం

**హైదరాబాద్,ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్లలో విషాదం చోటు చేసుకుంది. గణేశ్ శోభా యాత్రలో ట్రాక్టర్ అదుపు తప్పి భక్తులపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ దుర్ఘటనలో మృతులను అదే గ్రామానికి చెందిన సూర్యనారాయణ(52), మురళి(33), నరసింహమూర్తి(32), దినేష్(10)గా గుర్తించారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి

**- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్**



**నర్సంపేట, ఖానాపూరం ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేటలో 11600 మంది రైతులకు గాను 26 కోట్ల 60 లక్షల రూపాయల బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు చెల్లించాలి రైతులకు పూర్తి రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి. యూరియా అందక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు ఎన్నికల కోసం పక్క రాష్ట్రాలకు పోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే రైతులను, సబ్బండ వర్గాలను మోసం చేసి నాయకులు వారి స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారు.రైతులు యూరియా కోసం ఎక్కడైతే చెప్పులను వరుసలో పెట్టారో. ఓట్ల కోసం వచ్చే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు వాటితోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చిన పెద్ది. ఖానాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు పండించిన వడ్లకు ప్రభుత్వం బాకీ ఉన్న బోనస్ డబ్బులు చెల్లించిన తర్వాతే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో రైతులను ఓట్లు అడగాలి.నర్సంపేట నియోజకవర్గం లో 11600 మంది రైతులకు గాను 26 కోట్ల 60 లక్షల రూపాయల బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు చెల్లించాలి.అధికార కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ కాస్త బోగస్ మాటలపై అయ్యాయని రైతులకు బోనస్ డబ్బులు ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి మరి సాగు చేస్తే ప్రభుత్వం అసమర్థతతో కనీసం రైతులకు యూరియా అందించలేని చేతకానితనంలో ఉండడం సిగ్గుచేటు.సన్న, చిన్నకారు రైతులు రోజువారి కూలీ పనులను వదిలిపెట్టి యూరియా కోసం రైతు వేదికల చుట్టూ, సొసైటీ గోదాంలో చుట్టూ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడదని మండిపడ్డారు.రైతు సోదరులు స్కూల్లో కి వెళ్లే తమ పిల్లలను సైతం తెల్లవారుజామునే యూరియా కోసం పస్తులతో లైన్లో నిలబెట్టడం చూస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి సిగ్గుచేటు. నర్సంపేట అధికార పార్టీ నాయకులు నర్సంపేట నియోజకవర్గం లో యూరియా కొరతపై రైతులు యూరియా కోసం పడుతున్న కష్టంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించని ఏకైక ఎమ్మెల్యే నర్సంపేట ఎమ్మెల్యే అని చెప్పొచ్చు. నర్సంపేట నియోజకవర్గం లో యూరియా అందగా రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి భరోసానిచ్చే స్థితి లో ఎమ్మెల్యే లేకపోవడం నర్సంపేట నియోజకవర్గం రైతులను అవమానించినట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ మాజీ వైస్ ఎంపీపీ మాజీ ఎంపిటీసీలు మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**పరకాల, ఆగస్టు 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం చందుపట్ల సుహాసిని రాఘవరెడ్డి లు గణపతికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రమాదేవి, డాక్టర్ చందనారెడ్డి, చందుపట్ల శ్రీమంత్ రెడ్డి, యూత్ నిర్వాహకులు జువ్వాజి రాజు, పున్నం అశోక్, కుక్కల రమేష్ అల్లం శ్రీధర్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ సేవాదళ్ జెండా పండుగ.!: జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్




**హనుమకొండ, ఆగస్టు 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి ల ఆదేశాల మేరకు ప్రతినెల చివరి ఆదివారం రోజున జెండా ఆవిష్కరించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఇందులో బాగంగా ఆదివారం రోజున హనుమకొండ బాలసముద్రం నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు నెట్టే బాలరాజు, జిల్లెల కృష్ణమూర్తి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్ట్రక్టర్ పల్లపు యాదగిరి, హనుమకొండ రాజేందర్ ఎక్స్ కార్పొరేటర్ సోమయ్య, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుండబోయిన సాంబయ్య, భరత్ యాదవ్ బొచ్చు అనిల్, తాటికొండ ప్రసాద్, బొచ్చు రాజు కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నూతన నియోజకవర్గ మండల కమిటీల నియామకం

**జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట, చెన్నారావు పేట, ఆగస్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జీ చెన్నూరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ జిల్లాలో మండలాల వారీగా నూతన కమిటీల నియామకంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని మండలాల్లో బీసీల బలోపేతం కోసం ఉత్సాహంగా పని చేసే వారికి అవకాశాలు కల్పిస్తామని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చెన్నూరి రవి, జిల్లా కార్యదర్శిగా కొడగాని రాజీరు, నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షునిగా చెట్టబోయిన రఘు లతో పాటు చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. మండల నూతన అధ్యక్షుడిగా బర్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ముత్యం చేరాలు, ప్రధాన కార్యదర్శిగా చామంతుల రమేష్, కార్యదర్శిగా గొర్రె నవీన్, మండల కార్మిక సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షునిగా బోనగిరి శరత్, ఉపాధ్యక్షుడిగా ఎగితి రాము, ప్రధాన కార్యదర్శి గా దాసరి రాము లను ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, బీసీ జిల్లా నాయకులు మరుపల వీరస్వామి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముంజ లక్ష్మి, కారుపోతు శ్రీదేవి, మీరాల కుమారస్వామి, కంచ యాదగిరి, కుండెడు మల్లేష్, మీరాల వెంకన్న, గుర్రం రవి, బుర్ర సుదర్శన్ గౌడ్, చీకటి నందు, జంపాల నవీన్, పొలిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..



**చిట్యాల ఆగస్టు 31 (పీసిడబ్ల్యు న్యూస్):** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి తల్లి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచంలో మరియు దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ తల్లి గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ అన్నారురాహుల్ గాంధీ చేసిన వాక్యాలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదు క్షమాపణ చెప్పే వరకు అవసరమైతే రాహుల్ గాంధీ ఇట్టి ముట్టడి కూడా బిజెపి నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారుఈ కార్యక్రమంలో , ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, మండల రావుల రాకేష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, గుండ సురేష్, గజనాల రవీందర్, సాద సదానందం, మండల కార్యదర్శి చింతల రాజేందర్, అనుప మహేష్ ,సారంగపాణి ,రమేష్, తీగల వంశీ, కింసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొలువుదీరిన 6683 గణేష్ విగ్రహాలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




**హన్మకొండ ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6683 గణపతి ప్రతిమలు పూజలందుకుంటున్నాయని వరంగల్ పోలీస్ కమిషన ర్ సన్‌ప్రీత్ తెలిపారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో ప్రశాంతమైన వాతవర ణంలో గణపతి నవరాత్రు లు కోనసాగుతున్నాయని వినాయక చవితి పండుగ కొద్ది రోజుల ముందు నుండే వరంగల్ పోలీసుల ప్రజల గణపతి మండపాలన నిర్వహణపై నిర్వహకులతో పాటు ప్రజలు అవగాహన కల్పించడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో మొత్తం 6683 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందు లో సెంట్రల్ జోన్ పరిధిలో 2675 విగ్రహాలను నెలకోల్పగా, ఈస్ట్ జోన్ పరిధిలో 2043 విగ్రహాలు, లాగే వెస్ట్ జోన్ పరిధిలో 1945 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో 50%శాతం అధికంగా గణేష్ మండళ్ళ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు, మండప నిర్వహకులు సైతం పోలీసుల పిలుపునందు కోని 6526 విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవ డం విశేషం. విగ్రహాల సంఖ్య పెరిగిన సంబందిత స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం మరింత ఉత్సహంతో తమ పరిధి లోని ప్రతి గణపతి నవరాత్రి మండళ్ళను సందర్శించడం పాటు, నిర్వహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్ల పై పోలీసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు నిర్వహకులకు పలు సూచనలు చేయడంతో పాటు. ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ప్రదేశం వివరాలను ఖచ్చితం తెలుసుకోనేందుకుగాను స్థానిక పోలీసులు స్టేషన్ పరిధిలో విగ్రహాల వివరాల ను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం 6354 పైగా విగ్రహాలను జియో ట్యాగిం గ్ చేయడం జరిగింది. దీని ద్వారా స్థానిక పోలీస్ అధికారులు పెట్రొలింగ్ సిబ్బంది సైతం పగలు, రాత్రి సమయాల్లో గణపతి మండపాలను సందర్శించ డంతో పాటు ఈ మండపాలలో ఏర్పాటు చేసిన పాయింట్ బుక్‌ల్లో పెట్రో సిబ్బంది సంతకాలు చేయడం ద్వారా మండప నిర్వహకులను సైతం అప్రత్తం చేయడం జరుగు తోంది. అలాగే ప్రధానం ప్రతి స్టేషన్ అధికారి తమ పరిధిలో నెలకొల్పబడిన గణేష్ విగ్రహాలను సందర్శిం చడంతో పాటు, నిర్వహకు లను ఎప్పటికప్పుడు తగిని రీతిలో సూచనలు చేస్తున్నారు. ఇదే రీతిలో త్వరలో నిర్వహించబడే నిరజ్జనం కార్యక్రమానికి సైతం మండప నిర్వహకు లు, ప్రజలు సైతం పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యాక్ర మాన్ని విజయవంతం చేయగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# కార్యకర్తకు అండగా మేము ఉంటాం

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజు కుటుంబనికి ఆర్థిక 10 వేలు సహాయం**



**ఖానాపూరం ఆగస్టు 31(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరంలోని అశోక్ నగర్ గ్రామంలో గత 50 ఏండ్లు గా ఎర్రజెండా పార్టీ అనగా సిపిఎం పార్టీ, మండలలోని ఎంపీపీగా, జడ్పీటీసీ, గా ఎంపీటీసీ, గా సర్పంచ్‌గా, ఉప సర్పంచ్ గా వార్డ్ నెంబర్ గా గెలుచుకుంటే గ్రామ అభివృద్ధి కి తోడ్పాటుతూ పార్టీ కార్యకర్తలను కంటి కి రెప్పలా కాపాడుతుంటూ పార్టీ కార్యకర్తలకు ఎవరికి ఏమి జరిగిన అండగా మేము ఉంటామన్నారు. పార్టీ కార్యకర్త సుంకరబోయిన రాజు అనారోగ్యం తో మరణిస్తే అంత్యక్రియలకు ఆర్థిక సహాయం 10,000 రూపాయలు సహాయం చేయడం జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముక్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు సేవ చేయడం వరంగా భావించాలి

**హనుమకొండ డిఆర్డిఏ డిఆర్ డిఓ మేన శ్రీను**

**ఎల్ 2,ఎల్ 1,ఎంఎస్ సీసీలు**

**62మంది ఉద్యోగులు బదిలీ**




**హన్మకొండ ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** పేదలకు సేవ చేయడం ఒక వరంగా భావించాలని హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ మేన శ్రీను అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని మండలాల్లో పని చేస్తున్న ఎల్2, ఎల్1, ఎం ఎస్ సీసీ లు 62 మందికి శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని డి ఆర్ డిఏ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను బలోపేతం చేయడం ఉద్యోగులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామాల్లో పేదరికాన్ని నిర్మూలించుటకు ఉద్యోగులమైన మనం నిబద్ధతతో బాధ్యతగా పని చేయాలని ఆయన ఉద్యోగులకు తెలిపారు. ఈ సందర్భంగా సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ అఫ్ రూరల్ పావర్టి) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దామెర బాలసుందర్ మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా చేసినందుకు డిఆర్ డిఓ మేన శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో డిఆర్ డిఓ మేన శ్రీను, అదనపు డిఆర్ డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాస్ స్వామి, హెచ్ఆర్ ఏపియం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా ఎల్. రమాదేవి పదవి బాధ్యతలు.



**గంగాధర ఆగస్టు 31(పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడలో రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా శ్రీమతి ఎల్ రమాదేవి గారు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన గౌరవంగా గౌరవంగా మిత్రులతో కలిసి సత్కరించడం జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చీకోటి నాగరాజు మరియు గౌరవ అధ్యక్షులు చీకోటి శ్రీహరి ఉపాధ్యక్షులు చేపూరి రవి నల్ల ప్రభాకర్, కటకం శంకర్ వేములవాడ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దైతా కుమార్ తో కలిసి సన్మానించడం జరిగింది.

## ప్రధాని మోదీ మన్ కీ బాత్ వీక్షించిన కోలగని శ్రీనివాస్, కటకం లోకేష్...





**కరీంనగర్ జిల్లా,ఆగస్టు31(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆరేపల్లి లో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. ప్రోగ్రాం అనంతరం స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 3 న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు కటకం లోకేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొండసత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే బూత్ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా బాధ్యులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తిని మహేష్ గౌడ్, బత్తిని రాజశేఖర్, సత్తినేని ప్రభాకర్, భారీ జితేందర్, కొత్తపల్లి వెంకటేష్, నాన్ వినోద్, బత్తిని మురళి, కొత్తపల్లి రాము,సత్తినేని సంతోష్, బత్తిని నరేష్ , పవన్, శేఖర్,కొత్తపెల్లి మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని పురస్కరించుకుని హుజురాబాద్‌లో ప్రత్యేక పూజలు...



**హుజురాబాద్,ఆగస్టు31(పీసీడబ్ల్యూన్యూస్):** హుజురాబాద్ పట్టణం, 21వ వార్డులోని వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇప్పకాయల సాగర్ తన కుటుంబంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇప్పకాయల సాగర్ మాట్లాడుతూ, యువత దైవం, ధర్మం, దేశం అనే సూత్రాలను పాటిస్తూ దేశాభివృద్ధికి కంకణం కావాలని పిలుపునిచ్చారు. అలాగే, వినాయకుడి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరారు. వినాయక చవితి పండుగ భక్తి, శక్తితో పాటు ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించడాన్ని ఆయన అభినందించారు. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని ఆయన సూచించారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం...

- అతి పెద్ద మరో హామీ నెరవేర్చిన కాంగ్రెస్.
- నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు
- బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్సే
- కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి మిఠాయి పంచిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్,ఆగస్టు31(పీసీడబ్ల్యూ న్యూస్):** పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసిందని ఆయన అన్నారు. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్లో సంబరాలు జరిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్, బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సు అడ్డుకున్నాయని నరేందర్ రెడ్డి ఆరోపించారు. బీసీలకు అసలైన న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, బిజెపి మాత్రం కోడిగుడ్డు మీద



ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు..బీసీ బిల్లు ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, దీంతో రాష్ట్రపతి దగ్గర అలాగే పెండింగ్లో ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం సుగమం అయిందని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టకుండా బీసీలకు న్యాయం చేసే అంశంలో బిజెపి బీఆర్ఎస్ తమతో కలిసి రావాలని కోరారు. బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు. బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని భవిష్యత్ తరాలు క్షమించవు అన్నారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిపిన సంబరాల కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సయ్యద్ ఖంరోద్దీన్,చర్ల పద్మ,కుర్ర పోచయ్య,శభాన మహమ్మద్,ఆస్థాపురం తిరుమల,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, మిరాజ్,షెహన్షా,చింతల కిషన్,చర్ల లింగయ్య భారీ,బషీర్, లింగమూర్తి,ఫహాద్,అజీం,తాళ్లపల్లి శ్రీకాంత్,అంజయ్య,సాయిరాం ఖలీల్,శిల్ప,సిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3న కరీంనగర్‌కు విచ్చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు...

- పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్,ఆగస్టు31(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హొదాలో మొదటిసారిగా సెప్టెంబర్ 3వ తేదీన కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రామచందర్ రావు కు ఘన స్వాగతం పలకాలని , అనంతరం పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్సలో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షులసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా తలపెట్టిన ప్రోగ్రాంలన్నీ సక్సెస్ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఆయా ప్రోగ్రాం ల నిర్వహణ కోసం నియమింపబడ్డ ఇన్చార్జులు తమ తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. బిజెపి పోలింగ్ బూత్ శ్రేణులు బూత్ సమ్మేళన సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండి, బిజెపి శక్తి చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీల ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్, దూబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ లతో పాటు మండల, జోన్



అధ్యక్షులు, ప్రోగ్రాం ఇన్చార్జులు, మోర్చా బాధ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ప్రధాని మోదీ మన్ కి బాత్ వీక్షించిన బిజెపి నేతలు.** కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన్ కీ బాత్ లో ఆపరేషన్ పోలో విషయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారని తెలిపారు.నిజాం అరాచక పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అతి తక్కువ కాలంలోనే ఆపరేషన్ పోలోను నిర్వహించి, భారతదేశంలో విలీనం చేశారని,1947లో దేశానికి స్వాతంత్రం వచ్చినా.. హైదరాబాద్ మాత్రం ఇంకా నిజం చెరలోనే ఉండిపోయిన సందర్భాన్ని ప్రధాని గుర్తు చేశారన్నారు. అమాయక ప్రజలపై రజాకార్ల అత్యాచారాలు హత్యలకు తెగబడ్డారని,వీటిని చూసి సహించలేకపోయిన అప్పటి ఉప ప్రధాని సర్దార్ పటేల్.. ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ పై ప్రత్యేక సైనిక చర్యను చేపట్టి భాగ్యనగరాన్ని భారతదేశంలో కలిపేశారనే విషయాన్ని ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో వివరించారని తెలిపారు. అందుకేసెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఆపరేషన్ పోలోలో భాగమైన వీరులను స్మరించుకోవాలని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారని ఆయన తెలిపారు.

## గణేష్ మండపంలో చదరంగం పోటీలకు విశేష స్పందన...





**కరీంనగర్,ఆగస్టు31(పీసీడబ్ల్యూన్యూస్):** కరీంనగర్ లోని పాత బజార్ గోల్డెన్ యూత్ సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమీ నిర్వహణలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపంలో జరిగిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాల నుంచి 150 మందికి పైగా చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేశ్వర మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించిన గోల్డెన్ యూత్ నిర్వాహకులు అంబ్రిష్, టింకు మరియు జీనియస్ చెస్ అకాడమీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య డైరెక్టర్ అనుప్ కుమార్ గోల్డెన్ యూత్ నిర్వాహకులు అమ్రిష్ బాల కుటీర్ ఫౌండేషన్ శ్రీనివాస్ కోడూరు ప్రకాష్ గౌడ్ ప్రమోద్ కుమార్ రాపర్తి ప్రసాద్ సృజన్ కుమార్ న్యూరో ఫిజీషియన్ చంద్ర శ్రీనివాస్ తాటిపల్లి సతీష్ బాబు చీఫ్ ఆర్బిటర్ అరుణ్ రేవిక్ నితిన్ ప్రభుచంద్ర స్వాతి తదితరులు పాల్గొన్నారు.




## సున్నిమర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్


- వందలాదిగా హాజరైన విద్యార్థులు..



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 31(పిసి డబ్ల్యూ న్యూస్)** రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని గ్రీన్ ల్యాండ్ హై స్కూల్, పాపులర్ హైస్కూల్లో.. సున్ని మర్కజి మీలాద్ కమిటీ కరీంనగర్ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై, దీని ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అబ్దుల్ కరీం జాహెద్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమానికి దాదాపు 300మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రీ మాట్లాడుతూ సున్ని మర్కజీ మిలాద్ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు, యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సున్ని మర్కజి మీలాద్ కమిటీ సభ్యులు అబ్దుల్ కరీం జాహెద్, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రి, సయ్యద్ సలీముల్లా ఖాద్రి, సయ్యద్ రహ్మతుల్లా ఖాద్రి, సయ్యద్ బిలాలుద్దీన్ ఖాదిరి, తఖీఉల్లా ఖురేషి, సయ్యద్ తౌఖీర్, సయ్యద్ షాదాబ్ ఖాద్రి, సయ్యద్ బిలాల్, సయ్యద్ ఫాజిల్, ఉమర్ ఖాద్రి, మహమ్మద్ అజీజ్ పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పలు మండపాలను సందర్శించిన సాయిచరణ్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు పలు వినాయక మండపాలను బీఆర్ఎస్ యువనాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ సందర్శించారు. ముందుగా స్వామివారి పూజలో పాల్గొని, అర్చకుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో గణనాథుడిని వందించారు.ఈ సందర్భంగా సాయిచరణ్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతి, సామాజిక ఐక్యతకు ప్రతీకలు.ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఈ పండుగను జరుపుకోవాలి. వినాయకుని కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖశాంతులు కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారికి మొక్కులు చెల్లించారు. భక్తి నినాదాలతో గణనాథుడిని వందిస్తూ ఉత్సాహంగా పండుగను కొనసాగించారు. నిర్వాహకులు సాయిచరణ్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు మరింత వైభవంగా జరిగాయని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణనాథుడి అన్నదాన కార్యక్రమాలు

**పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కార్యక్రమాలు**

**పాల్గొన్న అమీన్ పూర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్, పటేల్ గూడా, కిష్టారెడ్డిపేట్, వడక్పల్లి, బొమ్మన్ కుంట ప్రాంతాల వివిధ కాలనీలలో గణనాథుడైన శ్రీ విఘ్నేశ్వరుని మహోత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని, భక్తులతో కలిసి పూజలు చేసి, ప్రసాదం స్వీకరించిన బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.సమాజ సేవే నిజమైన పూజ అనే తత్వాన్ని అనుసరిస్తూ, ప్రతి ప్రాంతంలో ప్రజలతో కలసి అన్నదానంలో భాగస్వాములు కావడం ద్వారా ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా గ్రీన్ ఫీల్డ్, హరివిల్లు కాలనీ, యాక్సిస్ హోమ్స్, సృజనలక్ష్మి ఫేస్%-%3, ఫేస్%-%2, ఫేస్%-%4, కిష్టారెడ్డిపేట్, వడక్పల్లి బొమ్మన్ కుంట, ఐలాపూర్, పటేల్ గూడా, జిన్నారం మండలానికి చెందిన ఊట్ల, కుంట ఐలాపూర్ తాండ శ్రీరామ్ నగర్ కాలనీ, నందన్ హోమ్స్, సూర్యోదయ, విఆర్ఎ హోమ్స్, బి ఎస్ ఆర్ కాలనీ, BHEL మెట్రో ఎంక్లేవ్, రోడ్ నెంబర్ 17 తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక భక్తులు, కాలనీవాసుల ఆత్మీయ ఆహ్వానం అందుకున్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

**కార్మిక శాఖ కంపెనీలను తనిఖీలు చేసి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలి**

**కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ అమలు కోసం కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా పోరాటాలు**

**సిఐటియు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్.**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, కార్మిక శాఖ జిల్లాలోని పరిశ్రమల తనిఖీలు చేసి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలని, హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు.ఆదివారం పటాన్చెరు శ్రామిక్ భవన్లో కాంటాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ అసెంబ్లీ అంటే తిట్టుకోవడానికే నా కార్మికుల సమస్యలపై చర్చించరా.అని అన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు.గత 15 సంవత్సరాల క్రితం కనీస వేతనాలు పెంచారు.కానీ ఈ కాలంలో 200 శాతం పైగా ధరలు పెరిగినాయని అన్నారు.సాలిచాలని జీతాలతో కార్మికులు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని అన్నారు కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనం 26లకు పెంచుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు చట్టపరమైన కనీస వేతనాలు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ వీడిఏ యూనిఫామ్ షూ క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ వంటి సౌకర్యాలు అమలు కావడం లేదని అమలు చేయించవలసిన కార్మిక శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు చట్ట ప్రకారం కార్మికులకు రావలసిన సౌకర్యాలు అమలు చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంట్రాక్ట్ కార్మికులను సంఘటితం చేసి పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు సిఐటియు నాయకులు రామకృష్ణ, రాజు, విష్ణు, వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం...

**● మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సైదాపూర్ మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు మునిగంటి సంతోష్ హర్షం**



**హుజురాబాద్/సైదాపూర్,ఆగస్టు31(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 50 శాతం రిజర్వేషన్ల నిబంధనను తొలగిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల సైదాపూర్ మాజీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునిగంటి సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక బిల్లును ప్రవేశపెట్టిన హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని సమాజం పూర్తిగా స్వాగతించాలని ఆకాంక్షించారు. అన్ని సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ బిల్లును ఆమోదించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉప సంఘంతో పాటు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు వారి వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరుతున్నాయని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఈ బీసీ రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుంచే అడుగులు పడతాయని, దీని కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు దక్కడంపై హుస్నాబాద్ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ ఓటుతో ఆయనను గెలిపించినందుకు కృతజ్ఞతలు అన్నారు.

## జిన్నారం మున్సిపల్ నూతన కమిషనర్ తిరుపతికి ఘన సన్మానం

**● ఘనంగా సన్మానించిన దళిత సంఘాలు యువజన సంఘాల నాయకులు. ● జిన్నారం మున్సిపల్ ని అన్ని రకాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనీ కమిషనర్‌ను కోరారు. ● దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ● గొర్ల శ్రీనివాస్ యాదవ్.మున్ని నర్సింలు.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ తిరుపతిని శాలువాలతో దళిత సంఘాలు,యువజన సంఘాలు సమిష్టిగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది,అనంతరం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్,పఠాన్ చెరువు తాలూకా యువజన సంఘాల సమితి కన్వీనర్ గొర్ల శ్రీనివాస్ యాదవ్,చైతన్య యువజన సంఘం అధ్యక్షులు మున్ని నర్సింలు,ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిన్నారం మండల నాయకులు తోట నర్సింగరావు, ప్రముఖ జానపద కళాకారుడు ఏర్పుల దినేష్, జిన్నారం రాము, కంది ప్రవీణ్, దప్పు బిక్షపతి, ఏర్పుల వీరేష్, ఏర్పుల యాదగిరి, కాడాన్ని దుర్గేష్, వడ్ల నరేష్ చారి,ఏర్పుల మల్లేష్, దప్పు యాదగిరి, లు సమిష్టిగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ,కమిషనర్ తిరుపతి కి విజ్ఞప్తి చేసి మాట్లాడుతూ జిన్నారం మున్సిపల్ కేంద్రాన్ని ప్రభుత్వ నిధులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, వివిధ గ్రామాలలో నివసిస్తున్న నిరుపేద పేద కుటుంబాలకు ప్రభుత్వపరమైన అన్ని రకాల సంక్షేమ పథకాలను వర్తించే విధంగా చర్యలు తీసుకుంటూ మున్సిపల్ కార్యాలయం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల గృహ నిర్మాణ సొంత స్థలాల సమస్యలను పరిష్కరించి జిన్నారం మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం పంచాయతీ సెక్రెటరీ పాల్గొనడం జరిగింది.

## వినాయక మండపాలను దర్శించుకున్న గూడెం మధుసూదన్ రెడ్డి..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):**వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్, ఇంద్రేశం మున్సిపల్, అమీన్పూర్ మున్సిపాలిటీ, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పటాన్చెరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, రాష్ట్ర నాయకులు శ్రీ గూడెం మధుసూదన్ రెడ్డి గారు దర్శించుకున్నారు. ఆయా సంఘాల ఆహ్వానం మేరకు గణేష్ మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి తో పాటు హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, పరమేష్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం...

**హుజురాబాద్,ఆగస్టు31(పీసీడబ్ల్యూన్యూస్):** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ సి 1994- 95 బ్యాచ్ పూర విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ కుమారుడు బోడిగే సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరు పూనుకున్నారు. తలా కొంత వేసుకొని పూర్వ విద్యార్థులు (మిత్రులు) కొందరు ఆదివారం వారి ఇంటికి వెళ్లి పిల్లల పేరున ఆర్థిక సహాయం(?10వేలు) అందజేశారు. చిన్ననాటి మిత్రుని కుటుంబము కష్టాల్లో ఉందని తెలుసుకొని చేదోడు వాదోడుగా ఉండాలని మంచి ఆలోచనతో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం పట్ల పలువురు అభినందించారు. పూర్వ విద్యార్థులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిరీ శశిభూషణ్, చీకోటి వెంకటరమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ భగత్‌నగర్‌లో త్రాగునీటి కోసం ప్రజల ఆవేదన...



**కరీంనగర్,ఆగస్టు31(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం 33వ డివిజన్ భగత్‌నగర్‌లో త్రాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. రెండు రోజులకొకసారి మాత్రమే నల్ల వస్తోంది. అది కూడా సరిపడా రాకపోవడంతో వారాల తరబడి ప్రజలు నీటిలేక తీవ్ర కష్టాలు పడుతున్నారు.స్థానికులు చెబుతున్నట్లుగా, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, ప్రైవేట్ ట్యాంకర్లపై డబ్బులు వెచ్చించి ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ..? అని నివాసులు ప్రశ్నిస్తున్నారు, భగత్‌నగర్ ప్రజలు ప్రభుత్వానికి స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు.ప్రజల నిత్యావసరమైన త్రాగునీటి కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భగత్‌నగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు.

**- జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు బి ఎన్ ఎస్ సెక్షన్ 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్స్,సభలు, సమావేశాలు నిర్వహించరాదని,శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే,ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్యార్థి మూడ్ పావనికి ఆర్థిక సహాయం

## హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ ఆధ్వర్యంలో 13516 ఆర్థిక సహాయం అందజేత



**మహబూబాబాద్ జిల్లా కురవి ఆగస్టు 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం బంచరాయితండ గ్రామానికి చెందిన ముడ్ పావని గత 20 రోజుల క్రితం విద్యను అభ్యసించడానికి బంచరాయి తండ ప్రాథమిక పాఠశాలకు వెళు తుండగా వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనగా ముడ్ పావని ఎడమ కాలు విరిగిపోయింది. నిరుపేద కుటుంబ ంలో జన్మించిన మూడ్ పావని పరిస్థితిని చూసి బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్. సభ్యులు గ్రహించి మూడ్ పావని కి 13516 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు మాట్లాడుతూ... బంచరాయితండ కోసం ఏర్పడిన హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ బంచరాయితండ లో ఆర్థిక సోమత లేని పేదింటి వారికి, నిరుపేద విద్యార్థులకు, పేదలకు సహా సహకారం అందించడంలో మా యొక్క హెల్పింగ్ హ్యాండ్ గ్రూపు ముందు ఉంటుందని తెలిపారు. గతంలో కూడా బంచరాయితండ లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాము అని అన్నారు. ముందు ముందు ఇంకెన్నో మంచి కార్యక్రమాలు మా హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో చేస్తామని గ్రూప్ సభ్యులు తెలిపారు.

# చింతపల్లి బొడ్రాయి సెంటర్లో మూగజీవాలైనా సీసీ కెమెరాలు

**రోజురోజుకీ మితిమీరుతున్న దొంగల బీభత్సవం**

**సిసి కెమెరాలను బాగు చేయాలంటూ అధికారులను మొరపెట్టుకుంటున్న చింతపల్లి గ్రామస్తులు**

**మహబూబాబాద్ జిల్లా సీరోలు ఆగస్టు 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలంలోని చింతపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ తిరుగుతూ ఎవరు లేని ఇండ్లు కాపు కాసి ఇండ్లలోకి గోడలు దునుకుతూ ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతూ విచ్చలవిడిగా దొంగతనాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక గ్రామస్తులు భయం భయంగా బతుకుతున్నామని అంటున్నారు.చింతపల్లి బొడ్రాయి సెంటర్ లో పేరుకే సిసి కెమెరాలు ఏర్పాటు చేశారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వాటి వల్ల ఏ విధమైన ఉపయోగం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. నడవని కెమెరాలు ఆసరాగా చేసుకొని కొంతమంది రాత్రులలో గుడుంబా,నల్ల బెల్లం,గాంజాయి విచ్చల విడిగా నడుస్తున్నాయని గ్రామస్తుల బహుమాటంగానే గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది వ్యక్తులు గుడుంబా గంజాయికి అలవాటు పడి మద్యం మత్తులో ఇండ్లలోకి దొంగతనాలుగా పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్థానిక సిరోలు ఎస్ఐ స్పందించి చింతపల్లిలో ఉన్న సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచి మా గ్రామాన్ని నిఘా నేత్రాలతో దొంగతనానికి పాల్పడే వ్యక్తులను పట్టుకోవాలని గ్రామస్తులు పోలీసు వారిని వేడుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు

**● వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి డా, రానా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలం,భాంజీపేట గ్రామా వివిధ పార్టీలకు చెందిన యువకులు అజ్మీరా అనిల్,అజ్మీరా రాజు,కొర్ర బద్రు,గుడిసె వెంకన్న,కట్ల అభినయ్ రెడ్డి,కోరా చరణ్,నీలం అఖిల్,దుపాటి శ్రావణ్ భాంజిపేట గ్రామ బూత్ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజు ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారా.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుత. బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై,పేద - బడుగు-బలహీన వర్గాల కోసం అయన చేస్తున్న సేవను,తెలంగాణ రాష్ట్రంలో మోదీ పై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలోకి విచ్చేస్తున్నారు.తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పిటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది,ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక ఎన్నికలు పెట్టకపోవడం గ్రామాల అభివృద్ధి కోల్పోతుందని తెలిపారు.

# గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**అంబర్ పేట, ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):**అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవంలో భాగంగా నిర్వహించిన గణనాధుని పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగణనాథుని ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని బిజెపి పార్టీ జెండా ఎగర వెయ్యాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని, ప్రపంచంలోనే భారతదేశం నెంబర్ వన్ స్థానంలో ఉండాలని, ప్రజలను ఎల్లవేళలా ఆ గణనాథుడు కాపాడాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ రావు, బిక్షపతి, నాగభూషణం చారి,యశ్వంత్, నరేష్ గౌడ్, రామ్ చందర్ గుప్తా, పెంటమ్ రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందన

- ప్రమాదాలు జరిగిన పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు
- ఒకే రోజు రెండు ప్రమాదాలు.. అనే కథనంతో ప్రచూరింపగా
- స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి స్పందించి
- తాత్కాలిక మరమ్మత్తులు చేపించడం జరిగింది.
- పలువురు ప్రయాణికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు









PCW తెలుగు దినపత్రిక

ఒకే రోజు రెండు ప్రమాదాలు...

● రోడ్డు బాగు చేసేవారేలేరా...
● ఇదేమి రోడ్డు బాబోయ్ అంటున్న ప్రయాణికులు ● కలెక్టర్ మేడం ప్రయాణికుల బాధలు పట్టించుకోండి

నర్సంపేట,ఖానాపురం ఆగష్టు 30, (పిసిడబ్ల్యూ న్యూస్): నర్సంపేట నియోజకవర్గంలోని వలు మండలాలకు వెళ్లే రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయి. ముఖ్యంగా నర్సంపేట నుండి పాఖల్ వెళ్లే రోడ్డు ఎక్కడ చుసినరొడ్డంత గుంతలు గుంతలుగా ఉండి గతంలో ప్రమాదాలు జరిగిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు గత రెండు రోజుల క్రితం ఒక ప్రమాదం జరిగింది మళ్లీ శనివారం రెండు ప్రమాదాలు జరిగాయి ఇంత జరిగినా కూడా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం విడ్డూరంగా ఉంది. అదే కాంట్రాక్టర్లు నాణ్యతతో కాంట్రాక్టు పని చేశారా లేదా అనేది చూడకుండా పైన పటారం లోన లొటారంలాగా చెక్ చేసి ఏమున్నా ముట్టినయా లేదా అని చూసుకొని ఉన్నారు. తప్పు సరిగా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. కనీసం ప్రభుత్వమైన పట్టించుకోని తాత్కాలిక పనులైన చేస్తుందా లేదా అని అంటున్నారు. జిల్లా అధికారులు పట్టించుకుని ఈ రోడ్డు మారమ్మత్తులు చెపించి ప్రయాణికులను ఆదుకోవాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరారు. నర్సంపేట్ నుండి కొత్తగూడ వైపు వెళ్లి వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుంది. పాకాల మత్తడి పోయడం తో పాఖల్ కు పర్యాటకుల సందడి కూడా పెరిగింది. కుటుంబ సమేతంగా పాకాల చూడడానికి వెళ్లే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి అని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

epaper.pcwnews.in - Date: 31 Aug 2025 - Page 6
PCW News Broadcasting Pvt Ltd



నర్సంపేట, ఆగష్టు 28(పిసిడబ్ల్యూ న్యూస్): నర్సంపేట నుండి పాఖాల వెళ్లే రోడ్డు, అయోధ్య నగర్, అశోక్ నగర్ మీదిగా (మెయిన్ రోడ్ ) ఆర్ అండ్ బి రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి చాలా ప్రమాదాలు జరుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. పాకాల వైపు వెళుతున్న పర్యాటకులు మరియు ప్రయాణికులు మాట్లాడుతూ రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు గుంతలు గా ఉండి నీళ్ల నిలువ ఉండి రోడ్ అంతా కూడా చాలా ప్రమాదకరంగా మారింది కనీసం ప్రభుత్వ అధికారులు కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోవడంలేదని, అటు వెళ్తున్న ప్రయాణికులు మరియు స్థానికులు పిసిడబ్ల్యూ న్యూస్ రిపోర్టర్ తో తెలిపారు. సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. లేనియెడల ,ఏ ప్రయాణికులకు ప్రమాదం జరిగిన పూర్తి బాధ్యత ఆర్ అండ్ బి అధికారులదే అని పలువురు ప్రయాణికులు తెలిపారు.


epaper.pcwnews.in - Date: 30 Aug 2025 - Page 5
PCW News Broadcasting Pvt Ltd



**నర్సంపేట, ఖానాపురం ఆగష్టు 31,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లో ఖానాపురం మండలంలోని నర్సంపేట నుండి అయోధ్య నగర్,అశోక్ నగర్,పాకాలకు వెళ్లే రోడ్డు గత మూడు నాలుగు రోజుల నుండి ప్రమాదాలు జరుగుతుండగా పిసిడబ్ల్యూ న్యూస్ రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ కు తెలవగా వాటికి సంబంధించిన కదనం పి సి డబ్ల్యూ దినపత్రికలో ప్రచురించగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు గురించి ఆదేశాలు ఇవ్వగా వారి కార్యకర్తలు దగ్గరుండి ఆ రోడ్డు మీద ఉన్నటువంటి గుంతలను కంకర పోసి ఆ రోడ్ యొక్క గుంతలను తాత్కాలికంగా మరమత్తులు చేయించడం జరిగిందని వారి కార్యకర్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ జగన్ కడుదూరి రాజు కర్ల రాజేందర్ ఎర్ర వర్ధయ్య వజ్జ శ్రావణ తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హెూమం





**అంబర్ పేట, ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):**అంబర్ పేట పటేల్ నగర్ శ్రీ మహాలక్ష్మి కాలనీ లో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని మండపం వద్ద గణపతి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మణికంఠ యూత్ అసోసియేషన్ నాయకులు ప్రణయ్ రాము మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గణనాథునికి ఘనమైన పూజలు నిర్వహిస్తున్నామని, పెద్ద చిన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గణనాథుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆ దేవదేవుని ప్రార్థించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఓంకారం సంతోష్ రాజ్, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట డివిజన్ మాజీ అధ్యక్షులు ఉంగరాల మల్లేష్ యాదవ్,

# శ్రీనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా: దండు సంతోష్



**ఉప్పల్, ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దండు సంతోష్ అన్నారు. శ్రీనగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ మూడు లో గత ఆరున్నర సంవత్సరాల నుండి కరెంటు పోల్ సమస్యను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి వివరించగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించమని అధికారులకు తెలిపారు. దండు సంతోష్ అధికారులతో కరెంటు పోల్ విషయమై చర్చించి సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులతో దగ్గరుండి సమస్యను అధికారులు వివరించి సమస్యను పరిష్కరించామని తెలిపారు.సమస్యను పరిష్కరించినందుకు ఈ సందర్భంగా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ వంశీ, వేణు, శివ గౌడ్, మరియు కాలనీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: వేణుగోపాల్ రాజు

**అంబర్ పేట,ఆగస్టు 31,(పీసీడబ్ల్యూ న్యూస్):** అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో శ్రీ మహాలక్ష్మి కాలనీలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవంలో భాగంగా గణనాధునికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఓంకారం వేణుగోపాల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఓంకారం సహదేవరాజు, వరకవి భరణిదర్ రాజు, ఓంకారం సాయి చరణ్ రాజు, నిర్మల, స్వర్ణలత, వీణా, శ్వేత, సాహితీ, నాగులు, మారుతి, రమేష్, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పూజ కార్యక్రమం పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ పారితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక నిమర్జనాలను పురస్కరించుకొని సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక శోభా యాత్ర, నిమర్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయాలని, నిమర్జనాలు చేసే చెరువుల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ఎస్పీ తో పాటు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, తదితరులు ఉన్నారు.

# అమీన్పూర్ మున్సిపాలిటీలో వివిధ కాలనీల్లో వినాయక మండపాలను సందర్శించిన సుధా శ్రీనివాస్ గౌడ్.

**- ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగాసంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ, జయలక్ష్మీ నగర్ (ఫేజ్-1,2), ఏషియన్ కాలనీ, లక్ష్మీసాయి మెడోస్, సృజన లక్ష్మీ కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, బసవేశ్వర కాలనీ, రాజా హెూమ్స్, భ్రమరాంబిక కాలనీ, ఐక్రిసాట్ కాలనీ, బీరంగూడ, రూపశ్రీ కౌంటీ, సెంటన్ గ్రీన్ హెూమ్స్, ఎన్ఆర్ఐ శ్రీనివాస్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లారెడ్డి కాలనీ, నల్లూరి హైట్స్, మల్లికార్జున నగర్, రాఘవేంద్ర కాలనీ, ఓడిఎఫ్ (ఫేజ్%-%1,2) కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి, మండపంలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,“వినాయక చవితి ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక సౌభ్రాతృత్వానికి ప్రతీకని, భక్తులందరికీ అన్నదానం ద్వారా శ్రీ వినాయకుడి కృపలభిస్తుందని” పేర్కొన్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ముందంజ

**హైదరాబాద్,ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్ర భట్రాజు సంఘం అన్ని కార్యక్రమాలలో ముందంజలో ఉందని తెలంగాణ భట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు.కులం సంఘంలో వివిధ అనుబంద సంఘాలను ఏర్పాటు చేశామని విద్యా ఉపాధి కమిటీని వేసి మేధావులైన కుల బంధువులతో ఇంజనీరింగ్ విధ్యార్ధులకు వారి తల్లిదండ్రులకు ప్రతి శనివారం గూగుల్ మీట్ ద్వారా నలభై మూడు వారాలుగా నిర్విరామంగా తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు వివిధ రకాల శిక్షణలు తరగతులు నిర్వహిస్తున్నామని, బీద ఇంజనీరింగ్ విద్యార్థులకు ల్యాబ్ టాప్ లను పంపిణీ చేసామన్నారు. సాహిత్య కమిటీ వేసి కవులందరిని వెలికితీసి కవి సమ్మేళనం గ్రూపు ఏర్పాటు చేసి ప్రతి ఆదివారం డెబ్బది రెండు వారాలు గా గూగుల్ మీట్ ద్వార కార్యక్రమాలు





నిర్వహిస్తున్నామని, చిన్నారులకు శ్లోకాలు పద్యాలు, నృత్య పోటీలు, ఏర్పాటు చేశామని, సంఘీయులైన డాక్టర్ లందరిని ఏకంచేసి వారితో ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు తెలుపుతున్నారని,పెద్దల కమిటీ ఏర్పాటు చేసి సంఘీయులలో వున్న తగాదాలు పరిష్కారం చేస్తున్నామని,సాంస్కృతిక కమిటీ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, క్రీడలు, న్యాయ సలహాలు తదితర అంశాలపై శ్రద్ద చూపుతున్నామని, మూడు మాసాలకు ఒకసారి రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో చర్చిస్తున్నామని, ఐకమత్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారుల భాగంగా కవి సమ్మేళనాలు, పురస్కారాలు విద్యార్థులకు ప్రోత్సాహకాలు, బీద విద్యార్థులకు ఆర్థిక సహకారం భట్రాజు సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కరోనా సమయం లో ఇబ్బంది లో వున్నా కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించామని తెలిపారు.ప్రస్తుతం కామారెడ్డి వరద బాధిత భట్రాజు కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు జనవరి మాసంలో రాష్ట్ర మహాసభ ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని, ఇంజాపూర్ లో సంఘ కార్యక్రమాలు నిర్వహించు కోవటానికి సంఘం సభ్యుల చే విరాళాల ద్వార సంఘ భవనం నిర్మించుకుందామని సంఘ కార్యక్రమాలకు సహకరిస్తున్న కుల బంధువులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ప్రతి ఒక్కరూ సంఘ సేవ లో పాల్గొనాలని మనం సంపాదించిన దాంట్లో 10 శాతాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆపదలో ఉన్న కుల బంధువులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

● ప్రిన్సిపాల్ మేకల రమేష్



**చిట్యాల, ఆగస్టు31(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ( మోడల్ స్కూల్ ) అడ్మిషన్లు పొందేందుకు చిట్యాల మండలంలోని విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు. ఇంటర్. ఫస్టియర్ ఎంపీసీ. బైపిసి .సిఇసి గ్రూపుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి సమాచారం. కోసం 9885666783 ఈ నెంబర్ ద్వారా కోసం తెలుసుకోగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఫీల్ గుడ్ హెూమ్స్ కమ్యూనిటీ హాల్‌లో గణేష్ నవరాత్రి పూజలు

**హాజరైన స్త్రీ శక్తి మహిళలు**






**హైదరాబాద్,ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** రాజేంద్ర నగర్ గంధం గూడ ఫీల్ గుడ్ హెూమ్స్ కమ్యూనిటీ హాల్ లో అంగరంగవైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా యువత కు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫీల్ గుడ్ హెూమ్ అసోసియేషన్ అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం భాద్రపద మాసం లో ప్రతి కుటుంబానికి అష్టైశ్వర్యాలు కలగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నాలను తొలగించే ఆ గణనాథుని పూజించడం వల్ల విజయాలు పొందుతామని, కాలనీలో నివసిస్తున్న ప్రజలందరూ గణేష్ పూజా కార్యక్రమాల్లోను, అన్నదానం కార్యక్రమాల్లోను ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్ గుడ్ హెూమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజు, సంయుక్త కార్యదర్శి దిలీప్, మరియు సుదర్శన్ రావు, లక్ష్మయ్య శ్రీనివాస్, మరియు సినీ ఆర్టిస్ట్ పొట్టేలు శ్రీనివాసరావు, సినీ రచయిత తిరునగరి స్వామి, స్త్రీ శక్తి మహిళలు, యువత ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆ ఫామ్ హౌస్ నా సొంతం.... ఆక్రమణ చేసింది కాదు

● అధికారులు ప్రజల,నాయకుల పట్ల చిత్తశుద్ధితో మెలగాలి ● బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఈ విధమైన అధికారుల ఒత్తిడులు తప్పవా.. ● పైతర సాయి కుమార్ బిఆర్ఎస్ నాయకులు.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం మునిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామంలోబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర సాయికుమార్ కు సంబంధించి అక్రమంగా ఫామ్ హౌస్ (ఫార్మర్ హౌస్ ) నిర్మించడం జరిగిందని గ్రామపంచాయతీ పోల్కంపల్లి కార్యదర్శి ద్వారా ఎంపీడీవో ఒత్తిడితో నోటీస్ పంపడం జరిగింది.కానీ ఆ ఫామ్ హౌస్ నా సొంతం అని అక్రమంగా నిర్మించలేదు సక్రమంగానే నిర్మించడం జరిగింది అని ఆయన అన్నారు. గత కొన్ని రోజులుగా కొంత మంది తనపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు.ఆ ఫామ్ హౌస్ గత 18 సంవత్సరాల క్రితం అక్కడ నా సొంత పట్టా భూమిలో సుమారు 100 గజాల ఏరియాలో సీసీ తో స్లాబ్,50 గజాలు రేకులతో కన్స్ట్రక్షన్ నిర్మాణం చేయడం జరిగింది.తరువాత రేకులతో ఓపెన్ హాల్ నిర్మాణం పశువుల కోసం చేసి ఉన్నాను.అట్టి నిర్మాణం సమయంలో గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి పర్మిషన్లు తీసుకునే అవసరం లేకుండా ఉండేది.అట్టి నిర్మాణం తర్వాత సుమారు,16 సంవత్సరాల క్రితం సింగిల్ ఫేస్ విద్యుత్ సప్లై కోసం ప్రభుత్వ అధికారుల అనుమతితో తీసుకోవడం జరిగింది.ఫామ్ హౌస్ నా వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటున్నాను నేను ఎవరికి కిరాయికి గాని కమర్షియల్ గ కానీ వాడుకోవడం లేదు.అలాంటప్పుడు అక్రమ నిర్మాణం ఎలా అవుతుందో అధికారులు చెప్పాలి.అయినా పన్ను కట్టలేదు అని అంటున్నారు అధికారులు మెజర్మెంట్ చేసి పన్ను కట్టమని ఇప్పటివరకు నాకు ఏ రకంగా కూడా తెలియజేయలేదు అలా తెలియజేస్తే కచ్చితంగా పన్నుచెల్లింపు జరుగుతుంది.అక్కడే ఫామ్ హౌస్ లో నూతన కన్స్ట్రక్షన్ కోసం సంవత్సరం క్రితం 10 గుంటల భూమిని నాన్ అగ్రికల్చర్ కింద సమకూర్చుకోవడం జరిగింది.కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి మేరకు పనిచేస్తే అది అధికారులకు మంచిది కాదు.ఎప్పుడు ఎవరికి అధికారం శాశ్వతం కాదు.అయినా మండలంలో అనుమతి లేకుండా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్ లు ఇతర వ్యక్తుల ఫామ్ హౌస్ లు చాలా ఉన్నాయి.అసైన్డ్ భూమిలో ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయి. ఒకవేళ మీకు తెలియకపోతే నేనే పేర్లతో సహా లిస్ట్ పంపుతాను.కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్ లకు కూడా నోటీసులు ఇవ్వగలరా..! బి ఆర్ ఎస్ పార్టీ లో నేను పనిచేస్తున్నామని రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక చెత్త రాజకీయాలతో బిఆర్ఎస్ పార్టీని నన్ను వ్యక్తిగతంగా బద్నాం చేయాలని చూస్తే అది మంచిది కాదు అని అన్నారు.ఏ విషయంలో అయినా అధికారులు నిత్పక్షపాతంగా వివరిస్తే బాగుంటుందని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ముఖ్యంగా కొన్ని మీడియా మాధ్యమాల్లో,సోషల్ మీడియాలో నా గురించి తప్పుడు ప్రచారం చేశారనే ఉద్దేశ్యం తోనే నేను ఈ ప్రకటన చేయడం జరిగింది అని ఆయన చెప్పారు.



## హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత

● శ్రీరాంపూర్‌లో జరిగిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక ● నాయిని నర్సింహారెడ్డి తర్వాత హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్ష పదవి ఎన్నికైన రెండో బీఆర్ఎస్ నేత కవిత



**శ్రీరాంపూర్,ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణిలోని హెచ్ఎంఎస్ (ది సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్) గౌరవ అధ్యక్షురాలిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో నిర్వహించిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కవిత ను గౌరవ అధ్యక్షురాలుగా ఎన్నుకుంటున్నట్టు ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రధాన తీర్మానాలు పాత విఆర్ఎస్ స్కీమ్ ని పునరుద్ధరించడం, వేలంపాట లేకుండా తెలంగాణ బొగ్గు బ్లాక్లను సింగరేణి కేటాయించడం, సింగరేణి కార్మికులకు పెర్క్వరియంబర్స్మెంట్ క్రింద ఐటీ రిటర్న్ ఇప్పించడం, సింగరేణిలో అలియాస్ నేమకనిపించడమారుపేరుల సమస్యతో) బాధపడుతున్న కార్మికులను వన్ టైం సెటిల్మెంట్ కింద క్రమబద్ధీకరించడం, అనారోగ్య సమస్యలతో అండర్ గ్రౌండ్ అన్ఫిట్ అయి సర్ఫేస్ ఫిట్ తీసుకున్న సింగరేణి కార్మికునికి బేసిక్ ప్రొటెక్షన్ మరియు సూటబుల్ జాబ్ ఇప్పించడం, కార్మికులకి సొంత ఇంటి పథకం అమలు చేయడం, సింగరేణిలో పెండింగ్ విజిలెన్స్ కేసులను క్రమబద్ధీకరించడం,జైపూర్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న భూనిర్వాసితులకు రెగ్యులరైజ్ చేయడం, సింగరేణి కార్మికులకు కంపెనీ లాభాల వాటా 35% ఇప్పించడం, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి కంపెనీ లాభాల్లో 10% వాటా ఇప్పించడం,సింగరేణిలో పనిచేస్తున్న మహిళలకి వాళ్ళ విద్యార్హతకి తగిన ఉద్యోగాలు కనిపించడం ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

● ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం నోచుకోని కార్మికులు ● కార్మికులకు సబ్బులు, నూనెలు, బెల్లం, యూనిఫామ్ ఇవ్వాలి.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం నోచు కోని గ్రామపంచాయతీ కార్మికులని కార్మికులకు అనేక ఇబ్బందులు ఉన్న పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులకు సబ్బులు, నూనెలు, బెల్లం, యూనిఫామ్ పనిముట్లు ఇవ్వాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ



గ్రామపంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలతో జీవనోపాధి గడుపుతున్నారని అన్నారు కార్మికులకు వేతనాలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కొన్ని గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కార్మికులకు ఇబ్బంది పెడుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు అతి తక్కువ వేతనంతో కష్టపడి పనిచేసి వర్షాకాలంలో కూడా గ్రామంలో ఎలాంటి అంటి వ్యాధులు సోకకుండా గ్రామాన్ని శుభ్రంగా చేస్తున్న కార్మికులకు మాత్రం రెండు నెలల నుండి వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని సభ్యులు బెల్లం నూనె రెగ్యులర్గా ఇవ్వాలని కోరారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు దాటిన వేతనాల కోసం మాట్లాడడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి లేనిపక్షంలో ఈ ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు వీరేశం మల్లేశం రాజు సునీల్ శాంతమ్మ మల్లమ్మ సురేష్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..

**మహబూబాబాద్ ఆగష్టు 31, (పీసీడబ్ల్యూ న్యూస్):** బాలాజీ పేట గ్రామములో ఇరువై ఐదు మంది ఉద్యమకారులతొ పోస్ట్ కార్డు ఉద్యమము జరిగింది.ఈ ఉద్యమము గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి, సమక్షంలో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి, బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసి సురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు.వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్థుకార్డు ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి ఫోస్టు కార్డు ద్వారా విన్నవించువిన్నపము ఏమనగా గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో మా ఉద్యమకారులకు 2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వెంటనే ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి. జార?ండ్ తరహాలో సంక్షేమ పథకాలల్లో నిదులు ఉద్యమకారులకు 20/-శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్,రాయితీలు కల్పించాలి.వెంటనే ప్రకటించాలి.పిట్టల వీరన్న,గుగులోత్ భీముడు,ఎల్పుల యాలాద్రి, ఎస్. కె జాని, పాల్గొన్నారు.



# రెగ్యులర్ పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి




### స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్




**హనుమకొండ, ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** 398/ వేతనంతో ఉపాధ్యా యులుగా రెండు నుండి 5 సం లకు పైగా పనిచేసి, ఆ తరువాత రెగ్యులర్ వేతనం పొంది, రిటైర్ అయిన వారికి నోషనల్ ఇంక్రి మెంట్లు మంజూరు చేసి, పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించా లని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్య క్షులు వెలిశోజు రామ మనోహర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 398/ వేతనంతో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్ల ప్రత్యేక సమావేశం తుమ్మ వీరయ్య అధ్యక్షతన ఆదివా రం వరంగల్ గిర్మాజీపేట సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరుగగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ 398/ చాలీ చాలని వేతనంతో పని చేస్తూ విద్యారంగ అభివృద్ధి కొరకు చేసిన కృషిని గుర్తిం చి రిటైర్ అయిన తర్వాత న్యాయం చేయాల్సిన అవసరముందని, వీరితో నియామకమై రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెం ట్స్ తో పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేశారని, మన రాష్ట్రంలో కూడా ఆ ప్రయోజనం కల్పించక పోవడం వలన తక్కువ మొత్తంలో పెన్షన్ పొందుతూ, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 మంది కి పైగా పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి సాంబయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి యన్. సదానందం, జిల్లా మాజీ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబులు పాల్గొని ప్రసంగించారు. 398/ స్పెషల్ టీచర్ పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దూరి పెద్దన్న ఎస్ జి పి ఎ టి జిల్లా ,రాష్ట్ర శాఖలకు తమ ప్రాతినిధ్య లేఖలను అందించి సహకరించ వలసినదిగా కోరారు.ఈ సమావేశం లో ఎం డి మదార్ సాహెబ్, మధు సూదన్ రావు, వీరాస్వామి, కందగట్ల యాదగిరి, కె. కుమారస్వామి, కె. సుధాకర్, జడల చంద్ర శేఖర్, ఎం డి మొహియు ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మండల కేంద్రంలో స్పెషల్‌గా ఆర్ఎస్ ప్లాజా వినాయకుడు

- ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో ఘనంగా పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు



**మరిపెడ,ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల పరిసర ప్రాంత ప్రజలకు మరియు ప్రయివేట్ స్కూల్, ప్రభుత్వ స్కూల్ యాజ మాన్యనికి ఆసక్తి కల వారందరికి తెలియజేయునది ఏమనగా పోలీస్ స్టేషన్ ఎదురు గల్లీలో, శాంతి థియేటర్ వెనకాల గల ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలి అని ఆర్ఎస్ ప్లాజా ముఖ్యులు రైసు సత్తిరెడ్డి అన్నారు భాగంగా గురువారం 04-09-2025 న సాయంత్రం 5:00 గంటలకు క్లాసికల్ డాన్స్ మరియు భక్తిప్రధమైన జానపద నృత్యం ప్రోగ్రాంలి నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధమ బహుమతి 3116/-,ం షీల్డ్, ద్వితీయ బహుమతి 2116/- ం షీల్డ్, తృతీయ బహుమతి 1116/-ంషీల్డ్ ఇవ్వబడుతుంది అని అన్నారు కావునా ఆసక్తి గలవారు 01-09-2025. సోమవారం రోజు నుండి 03-09-2025. బుధవారం సాయంత్రం వరకు మీ పేర్లను 9948456873 రేసు సత్తి రెడ్డి, వెంకన్న టీచర్ 9949610481 కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సవాళ్లే అభివృద్ధికి సోపానాలు



భారతదేశం ఎప్పుడూ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించింది. అది జాతీయ ప్రయోజనాలను ముందుంచి, ప్రపంచ శక్తులతో సంబంధాలను నిర్వహిస్తున్నది. అయితే, ఇటీవలి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరించిన విధానాలు ఈ సమతుల్యతను పరీక్షకు గురి చేస్తున్నాయి. ట్రంప్ తన రెండో పదవీకాలంలో భారత్- పాకిస్తాన్ మధ్య సంభవించిన యుద్ధాన్ని తాను అడ్డుకున్నానని పదేపదే చెప్పుకుంటున్నాడు. ఇది భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా తయారయింది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలపై స్పందించలేనీ బలహీనతకు పడిపోవడం దేశప్రజలకు ఆశ్చర్యం, విచారాన్ని కలిగించింది. మోడీ మౌనం విపక్షాల విమర్శలకు దారితీసింది. చారిత్రకంగా, భారత్ 'కశ్మీర్' లాంటి సున్నితమైన అంశాల్లో కూడా మూడో దేశాల జోక్యాన్ని ఎన్నడూ అంగీకరించలేదు.1971 ఇండో -పాక్ యుద్ధంలో ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడిని తిరస్కరించి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని సాధించారు. అలాగే, నెహ్రూ కాలంలో స్వతంత్ర అలీన విధానం 'కోల్డ్ వార్' సమయంలో భారత్‌కు ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని, గౌరవాన్ని తెచ్చిపెట్టింది. సోవియట్ యూనియన్‌తోనూ, అమెరికాతో సమానంగా దౌత్యసంబంధాలు కొనసాగించింది. భారత అవసరాలను, ప్రతిష్ఠను కాపాడింది. ఇప్పుడు, 2025లో ట్రంప్ విధానాలు భారత్‌కు కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై అసంతృప్తితో అమెరికా భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలను విధించింది. మొదట 25% ఆగస్టు 1 నుంచి, మరో 25 శాతం అదనంగా 27 నుంచి. ఇది భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.గత ఏడాది భారత్ అమెరికాకు 87 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేసింది. ఇందులో 55% భారం ఈ సుంకాల దెబ్బకు గురవుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. వస్త్ర పరిశ్రమ, జెమ్స్ అండ్ జ్యువెలరీ, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు, లేబర్ -ఇంటెన్సివ్ సెక్టార్లు తీవ్రంగా నష్టపోతాయి. క్రిసిల్ రిపోర్టు ప్రకారం మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్, ఎంఇఎస్) 45% ఎగుమతులను నిర్వహిస్తాయి. వీటిలో టెక్స్‌టైల్స్ ఎంఎస్ఎంఇ 70% వరకు ఎగుమతులు కోల్పోవచ్చు. ఫలితంగా, భారత జిడిపి గ్రోత్ 0.2 నుంచి 0.6 శాతం తగ్గవచ్చు, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది. జులై 2025లో నిరుద్యోగ రేటు 5.2 శాతంగా ఉంది. కానీ ఈ సుంకాలు యువతలో నిరాశను పెంచుతాయి.ముఖ్యంగా 'ఐటి లే ఆఫ్', ఎంఎస్ఎంఇ మూసివేతల నేపథ్యంలో. ఈ సమస్యలు మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గత 11 ఏళ్లలో బిజెపి పాలనలో విదేశీ సంబంధాలు వ్యక్తిగత బంధాలపై ఎక్కువ ఆధారపడ్డాయి. 2019లో హ్యూస్టన్‌లో 'హౌడీ మోడీ', 2020లో గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' ర్యాలీలు మోడీ -ట్రంప్ మధ్య స్నేహాన్ని ప్రదర్శించాయి. కానీ, ఇవి దేశప్రయోజనాలకు బదులు బిజెపి పార్టీ ఇమేజ్‌కు మాత్రమే ఉపయోగపడ్డాయి. ఇప్పుడు, రష్యా నుంచి చవకైన ఆయిల్ కొనుగోళ్లు అమెరికాను రెచ్చగొట్టాయి. భారత్ 2024లో రష్యా నుంచి 53 బిలియన్ డాలర్ల ఆయిల్ కొనుగోలు చేసింది. ఇది గ్లోబల్ మార్కెట్ ధరల కంటే 20- 30 శాతం తక్కువ.అయితే, ఈ లాభాలు సామాన్యులకు ఏమాత్రం చేరలేదు. ముడి ఆయిల్ బ్యారెల్ ధర 80 డాలర్లుగా ఉన్నప్పుడు కూడా పెట్రోల్ లీటరుకు రూ. 110 ఉంది. గత యుపిఎ ప్రభుత్వంలో 150 డాలర్ల ధరకు 60 రూపాయలుగానే ఉండేది. ఈ వ్యత్యాస లాభాలను మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రిఫైనరీలు రిలయన్స్, నయారా వంటి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రజలను నిలువునా దోచి వాళ్ళ అభివృద్ధి కోసం పంచిపెడుతుందీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇది మోడీ ప్రభుత్వం వ్యాపార ఆప్తులు అదానీ, అంబానీల కంపెనీలకే లాభాలు తేవటానికి అనుకూలంగా ఉందనే విమర్శలకు దారితీస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వాల విదేశాంగ విధానం దీనికి పూర్తి విరుద్ధం. నెహ్రూ అలీనత్వం ద్వారా భారత్‌ను గౌరవప్రదమైన స్థానంలో నిలిపారు. మన్మోహన్ సింగ్ 2008లో అమెరికాతో అణు ఒప్పందం చేసి ఆర్థిక సంస్కరణలు తెచ్చారు.అప్పుడు రష్యా, అమెరికాతో సమానంగా అశేష ప్రజానీకం అభివృద్ధి కోసమే విదేశాలతో సంబంధాలు కొనసాగాయి.మోడీ పాలనలో మాత్రం పొరుగు దేశాలతో ఉద్రిక్తతలు పెరిగాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు భారత్‌తో సంబంధాలు చెడిపోయాయి. అవి పూర్తిగా భారత్ పట్ల శత్రుభావనలో ఉన్నాయి. ఇటీవల ట్రంప్ సుంకాలు భారత్‌ను చైనా, రష్యాల వైపు నెట్టాయి. షాంఘై సహకార సంస్థ సమావేశం (ఎస్‌సిఇఒ) మోడీ, -పుతిన్, జీ -జిన్‌పింగ్ సమావేశాలు ఇందుకు సాక్ష్యం. ఇది మల్టీపోలార్ వరల్డ్ భారత్ స్వతంత్రతను చూపుతుంది. కానీ ఇప్పుడు మోడీ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండటం కీలకం. ఈ సుంకాలు భారత్‌కు ఒక అవకాశంగా మారవచ్చు.'మేక్ ఇన్ ఇండియా'ను బలోపేతం చేసి, డొమెస్టిక్ మార్కెట్‌పై దృష్టిపెట్టాలి. అమెరికా బదులు ఆసియా, ఆఫ్రికా మార్కెట్లను అన్వేషించి, ఎగుమతులను వైవిధ్యపరచాలి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను క్రమంగా తగ్గించి, ప్రత్యామ్నాయాలు చూడాలి. ఇది ఇండియా ఆయిల్ బిల్‌ను 9-12 బిలియన్ డాలర్లు పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక స్థిరత్వాన్ని తెస్తుంది. మోడీ ప్రభుత్వం విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఇమేజ్ నుంచి దేశీయ ఆర్థిక ప్రయోజనాల వైపు మళ్లించాలి. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారాలంటే, సుంకాల యుద్ధాల నుంచి నేర్చుకుని, సమగ్ర వ్యూహాలు రూపొందించటం అవసరం. ఇది భారత్ స్వతంత్రతను బలోపేతం చేస్తుంది. కానీ పాలకుల అసమర్థత వల్లే దేశాన్ని తాకట్టు పెట్టే స్థితి (దుస్థితి) మన దేశానికి రాకూడదు.


# మహాధర్నాను విజయవంతం చేయండి

- అన్ని జిల్లాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- పిఆర్టీయు మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి



**మరిపెడ,ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఆర్ టి మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు .రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయాలని పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు.సీపీఎస్ అంతం పీఆర్టీయూటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని రేపు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నాకు మరిపెడ మండలం నుండి ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో తరలించడానికి మరిపెడ మండల శాఖ పక్షాన బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు ఉదయం 6:30 గంటలకు స్థానిక మరిపెడ మండల విద్యా వనరుల కేంద్రం నుండి బస్సు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఏ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్,రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పిఆర్టియు బాధ్యులు దోమల లింగయ్య, రాంమోహన్,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,యాకయ్య ,గండి కరుణాకర్,గుర్రం వెంకన్న, వేముల శ్రీను,వేల్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న క్యామ మల్లేశం

**రామన్నపేట ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎల్లపల్లి రజిత శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిటిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ క్యామ మల్లేష్

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్.... గట్ల మహేందర్ రెడ్డి.



**మహబూబాబాద్ ఆగస్టు 31(పిసిడబ్ల్యు న్యూస్):**మహబూబాబాద్ టౌన్ పరిధిలో గల వెంకటేశ్వర బజార్ ప్రాంతానికి చెందిన బోయిని రాంబాబు సన్నాఫ్ ఆనందం అనే వ్యక్తి రైల్వేలో గేట్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.తన యొక్క విధుల్లో భాగంగా ఈ నెల 24-08-2025 ఆదివారం సాయంత్రం డ్యూటీకి వెళ్లి మరుసటి రోజు డ్యూటీ దగ్గరనుండే పిర్యాదురాలికి ఫోన్ చేసి తనకు సీఐఎస్ఎఫ్ లో క్లర్క్ ఉద్యోగం వచ్చిందని సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉందని చెప్పి విశాఖపట్నం వెళ్ళినాడు, ఆరోజు తన భర్తకు ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్విచ్ఆఫ్ వస్తుందని ఇప్పటి వరకు ఇంటికి తిరిగిరాలేదని తప్పిపోయిన వ్యక్తి యొక్క భార్య బోయిని ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేంద్ర రెడ్డి తెలియపరిచినారు.